క్లుప్తంగా

ఘనంగా సామూహిక వ్రతాలు

మొయినాబాద్ రూరల్: మండల పరిధిలోని నక్కలపల్లి హనుమాన్ ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. శుక్రవారం శ్రావణమాసం చివరి రోజు కావడంతో 20 మంది దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పూజలో గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత లోపం

ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాను ప్రసాద్

శంకర్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ప్రొద్దటూరులో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులకు రుచి లేని భోజనం పెడుతున్నారని, అదే విధంగా పాఠశాల ఆవరణలు సైతం అపరిశుభ్రంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి దృష్టి సారించి, సమస్యలను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు.

డీజేలకు అనుమతి లేదు

కేశంపేట సీఐ నరహరి



మాట్లాడుతున్న సీఐ నరహరి

కేశంపేట: శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ నరహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గణేశ్ మండప నిర్వాహకులు, కమ్యూనిటీ పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరహరి మాట్లాడుతూ.. మండప నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డుకు అడ్డుగా మండపాలు ఏర్పాటు చేయొద్దన్నారు. శోభాయాత్రలకు డీజేల ఏర్పాటుకు అనుమతి లేదని చెప్పారు. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. విద్యుత్ వాడకంలో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజాంఅలీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్య, ఎస్‌ఐ రాజ్‌కుమార్, ఏఏఈ సాయి తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శివారెడ్డి

కొందుర్గు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నగరంలోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహా ధర్నాకు ఉపాధ్యాయులంతా తరలిరావాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శివారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొందుర్గు జెడ్పీహెచ్ఎస్‌లో ఆయన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను మరిచిపోయారన్నారు. ఇంతవరకు పీఆర్‌సీ లేదు, డీఏ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల సాధనకు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, సుధాకర్, నర్సింహ, జంగయ్య, రామకృష్ణ, దొరబాబు, శ్రీదేవి, హేమలత, మునిరాబేగమ్, రజిని, శశికళ, హిమబిందు పాల్గొన్నారు.

వాసవిమాతకు కాసులపేరు

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మహిళాసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రావణమాస పూజలు శుక్రవారంతో ముగిసాయి. పట్టణానికి చెందిన దండు శ్రీనివాసులు, శ్రీలత దంపతులు రూ.18వేలు విలువచేసే కాసులపేరును అమ్మవారికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మహిళలు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, పుష్పార్చనవంటి చేశారు. అనంతరం కాసుల పేరును బహూకరించిన దాతలకు పట్టణ ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం, అనుబంధ సంఘాల సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులుగుప్తా, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలత, ప్రధాన కార్యదర్శి ఉమ, కోశాధికారి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కొనగట్టు శివాలయంలో ప్రత్యేక పూజలు

చేవెళ్ల: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా కొనగట్టు శివాలయంలో ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి గాజులతో అలకంకరణ చేశారు.

‘పనుల జాతర’తో ప్రగతి పరుగులు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ రూరల్: రుణమాఫీ పొందిన లబ్ధిదారుల జాబితా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ రూరల్: ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న పనుల జాతర కార్యక్రమాలతో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారం, ఎలికట్ట తదితర గ్రామాల్లో ఎంపీడీఓ బన్సీలాల్ ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై అధికారులతో కలిసి అంగన్‌వాడీ, మహిళా సంక్షేమ భవనాలు, సామూహిక ఇంకుడు గుంతలకు శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఉపాధిహామీలో వంద రోజుల పని దినాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన అందిస్తున్నారని అన్నారు. గత పాలకులు బంగారు తెలంగాణ పేరుతో దోచుకుని దాచుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, ఉపాధిహామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి

కొత్తూరు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమం చేపట్టిందని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని సిద్ధాపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మునగతోట సాగు చేస్తున్న రైతుకు పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పనుల జాతర కార్యక్రమం సందర్భంగా ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు గ్రామాల్లో పర్యటించి అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తారని వివరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వాహణ, వ్యవసాయ ఆధారిత రైతులకు పశువులు, గొర్రెలు, మేకల షెడ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పలు పనుల నిమిత్తం ఉపాధిహామి సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. పనుల జాతర కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులతో కలిసి పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమాదేవి, ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

కొందుర్గు: ప్రజలను ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన సూచించారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రేగడిచిల్కమర్రి, ఉత్తరాసిపల్లి, బైరంపల్లి, మహదేవ్‌పూర్, పులుసుమామిడి, ఆగిర్యాల, విశ్వనాథ్‌పూర్, గంగన్నగూడ తదితర గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రైతుల కోసం పశువుల పాకలు, పౌల్ట్రీఫాంల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తోందని.. ఇందుకు అర్హులైన రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీఅనురాధ, సూపరింటెండెంట్ గణపతి, ఏపీఓ నర్సింగ్‌రావు నాయకులు వజ్రమ్మ, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, బందులాల్, అంజిరెడ్డి, జహంగీర్, విజయ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడ్ చౌదరిగూడలో..

జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజు, ఎంపీఓ హన్మంత్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.21.49లక్షలతో..

నందిగామ: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించామని శుక్రవారం ఎంపీడీఓ సుమతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 19 పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. రూ.21.49 లక్షల వ్యయంతో అంగన్‌వాడీ భవనాలు, మురుగు నీటి కాల్వలు, ఇంకుడు గుంతలు, సీసీ రోడ్డు నిర్మాణం తదితర పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్, ఆయా గ్రామ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు కాంగ్రెస్ నాయకులు నర్సింహ, కృష్ణ, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: రైతుకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎంపీఓ విజయలక్ష్మి



కేశంపేట: సంగెంలో మొక్క నాటుతున్న అధికారులు



కొందుర్గు: పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ సులోచన

ఆర్‌బీవీఆర్ సంఘ సంస్కర్త

రెడ్డి సంఘం షాద్‌నగర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి



నివాళి అర్పిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

షాద్‌నగర్: రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి సమర్థ పాలకుడు, సంఘ సంస్కర్త అని రెడ్డి సంఘం షాద్‌నగర్ అధ్యక్షుడు కొప్పుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్‌బీవీఆర్ జయంతి వేడుకలను పట్టణంలోని రెడ్డి సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో విద్య అవకాశాలు లేని సమయంలో వెంకట్రామిరెడ్డి విద్యా సంస్థలు, వసతి గృహాలను స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేశారని అన్నారు. కొత్వాల్‌గా బాధ్యతలు చేపట్టి హైదరాబాద్ నగర రూపురేఖలు మార్చి వేశారని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతిలో బాధ్యతలను నిర్వహించి పోలీసు శాఖలో సమూల మార్పులు తెచ్చారన్నారు. ఆయన నిజాం మన్ననలను పొందారని గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరు ఆర్‌బీవీఆర్ అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

కేశంపేట: పానకాల లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణోత్సవం శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. వరలక్ష్మీ ప్రభాకర్‌రెడ్డి, జనని రాంరెడ్డి దంపతుల నిర్వహించిన ఈ కల్యాణానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం యాగ పూజలు కొనసాగించారు. మాజీ ఎంపీపీ రవీందర్ ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, నాయకులు వెంకటేశ్, సాజిద్, నరేందర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, యాదయ్యగౌడ్, కృష్ణ, రజినీకాంత్‌గౌడ్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు బీసీ రిజర్వేషన్ సన్నాహక సమావేశం

షాద్‌నగర్‌రూరల్: బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న బీసీ రిజర్వేషన్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు రవీంద్రనాథ్, నర్సింలుగౌడ్, నర్సింలు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి బీసీ సంఘాల నాయకులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్

షాబాద్: కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోపిగడ్డ గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఖరారు చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని, అయినప్పటికీ 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం కేంద్రంపై ఒత్తిడి తేవడం సిగ్గుచేటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవిగౌడ్, రాజు ముదిరాజ్, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

రాజకీయాలకు అతీతంగా ఆలయాభివృద్ధి

ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

షాద్‌నగర్‌రూరల్: దాతలు, భక్తుల సహకారంతో ఎలికట్ట అంబ భవానిమాత ఆలయం రూపురేఖలను మారుస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట శివారులోగల అంబ భవానిమాత ఆలయం అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు, దాతలు, భక్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో దాతలు, భక్తులు స్వచ్ఛందగా రూ.21లక్షల విరాళాలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు దైవ చింతనను అలవర్చుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా భవానిమాత దేవాలయాన్ని అభివృద్ధి చేద్దామన్నారు. ప్రభుత్వం నుంచి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. గ్రామ శివారులోని పరిశ్రమల నిర్వాహకులు సహాయ సహకారాలను అందించాలని కోరారు. అనంతరం విరాళాలను ప్రకటించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు శ్యాంసుందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, విశాలశ్రవణ్‌రెడ్డి, కొందుర్గు పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు విశాలవిశ్వం, లతాశ్రీ శ్రీశైలంగౌడ్, కృష్ణవేణి, నాయకులు గోపాల్‌గుప్తా, రఘునాయక్, తిరుపతిరెడ్డి, అంజయ్యగౌడ్, శ్రీనునాయక్, ముబారక్‌అలీఖాన్, దాతలు, భక్తులు, కమిటీ డైరెక్టర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన బోధన

మండల విద్యాధికారి చంద్రశేఖర్



విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న ఎంఈఓ

కేశంపేట: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందని మండల విద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతకుంటపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమేష్ యాదవ్ స్కూల్ బ్యాగులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్ పాల్గొని పాఠశాలలో ఉన్న 1నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత, షాహీన్, పంచాయతీ కార్యదర్శి మురళి, గ్రామస్తులు కొండల్‌రెడ్డి, యాదయ్య, రమేశ్, రాజేందర్, మల్లేష్, గురుప్రసాద్, వెంకటయ్య, శ్రీకాంత్, రవి, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, వీరేష, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి



ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ నిర్మాణానికి పూజలు చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చిన్నమంగళారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్లాబ్ పనుల కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, పీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, ఎంపీటీసీ మాజీ సభ్యులు మల్లేష్, పట్నం రాంరెడ్డి, ఫిషర్ మెన్ జిల్లా చైర్మన్ మహేందర్‌ముదిరాజ్, అశోక్ యాదవ్, ఆంజనేయులుగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు

బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్

షాద్‌నగర్: హైదరాబాద్‌ను కాపాడాలని కోరుతూ శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతుంటే పోలీసులు అక్రమంగా తమను అరెస్టు చేయడం సరికాదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్ అన్నారు. హైదరాబాద్ నగరంలో నెలకొన్న తీవ్రమైన సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సేవ్ హైదారాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో షాద్‌నగర్ నుంచి హైదరాబాద్ వెలుతున్న పలువురు బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వంశీకృష్ణ, నర్సింలు, విజయ్, రాజేశ్, మనోహర్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

కేశంపేట: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పిలుపు మేరకు నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కర్రెద్ల నరేందర్‌రెడ్డి, యుగంధర్, మల్లేశ్, మహేశ్‌లను స్టేషన్‌కు తరలించి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



చేవెళ్ల: హస్తేపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని హస్తేపూర్‌లో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల వారీగా అన్ని శాఖల అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నూతన పంచాయతీ హస్తేపూర్ పంచాయతీకి భవనం మంజూరు కావటంతో భవనానికి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హిమబిందు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, పీసీసీ నాయకులు జనార్దన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు ప్రతాప్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, వీరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఆగిరెడ్డి, పాండుయాదవ్, జనార్దన్, నరేందర్ తదితరులు ఉన్నారు.

టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన

ఆలూరులో స్థానిక నాయకులు, ఆస్పత్రి అధికారులు, సిబ్బంది శుక్రవారం టాయిలెట్స్, నీటి సంపు నిర్మాణానికి భూమి పూజ చేశారు. డాక్టర్ పద్మావతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదిరెడ్డి, నాయకులు నర్సింలు, నరేందర్, కార్యదర్శి శివకుమార్, ఆస్పత్రి సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బడుగులకు సంక్షేమ ఫలాలు

షాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆస్పల్లిగూడలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో జరిగిన పనుల జాతర కార్యక్రమంలో రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని రూ.18.60 కోట్లతో ఆస్పల్లిగూడ నుంచి మీరాపూర్ వరకు, మల్లారెడ్డిగూడ నుంచి ఎర్రోనిగూడ వరకు బీటీ రోడ్లు మంజూరయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీడీఓ అపర్ణ, పీఆర్ డీఈఈ విజయ్‌కుమార్, ఏపీఓ వీరాసింగ్, ఎంపీటీసీ మాజీ సభ్యులు చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్‌లు ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌గౌడ్, రవీందర్‌నాయక్, యాదగిరి, చిన్నయ్య, నాయకులు రాహుల్‌గుప్తా, స్వామి, మాధవరెడ్డి, సూర్యగౌడ్, ఇనాయత్ తదితరులున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

శంకర్‌పల్లి: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ‘పనుల జాతర’లో భాగంగా శుక్రవారం మహాలింగాపురంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా వెంకటయ్యకి మంజూరైన పౌల్ట్రీ ఫారంను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కాలె యాదయ్య మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలానికి రూ. 26లక్షలు మంజూరు అయ్యాయని, ఇంకా పనులు చేసుకోవాల్సిన రైతులు సంబంధిత ఎంపీడీఓ, ఉపాధి హామీ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ గోవిందమ్మ, వైస్ చైర్మన్ చంద్రమోహన్, మండల ప్రత్యేకాధికారి సురేశ్ బాబు, ఇన్‌చార్జి ఎంపీడీఓ గోపాలకృష్ణ, ఎంపీఓ గిరిరాజు, నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

మొయినాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో అంగన్‌వాడీ నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్నమంగళారంలో రెండు అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నప్పటికి ఒకే భవనంలో కొనసాగుతుండడంతో రెండవ అంగన్‌వాడీ కేంద్రానికి భూమి పూజ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంధ్య, ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ ఫిషర్‌మెన్ చైర్మన్ మహేందర్‌ముదిరాజ్, నాయకులు అంజనేయులు, రాములు, మల్లేష్, వెంకట్‌రెడ్డి, హనుమంతుయాదవ్, అశోక్‌యాదవ్, పట్నం రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, బండ్లగూడ శ్రీశైలం, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

చిన్నమంగళారంలో ర్యాలీ

పనుల జాతర కార్యక్రమంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిన్నమంగళారంలో పనుల జాతర ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాకారంలో తహసీల్దార్ గౌతమ్‌కుమార్, ఫిషర్‌మెన్ జిల్లా చైర్మన్ మహేందర్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ర్యాలీ ప్రారంభించారు. చిన్నమంగళారంలో అధికారులు మండల అభివృద్ధి అధికారి సంధ్య, ఎంపీఓ కటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: బాకారంలో ర్యాలీని ప్రారంభిస్తున్న తహసీల్దార్ తదితరులు